ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర - సంస్కృతి VI

# తొలి ఆధునిక ఆంధ్ర, హైదరాబాద్, కంపెనీ పాలన

## క్రీ.శ. 1724 - 1857


ప్రధాన సంపాదకులు : **వకుళాభరణం రామకృష్ణ**

సంపాదకులు : **అడపా సత్యనారాయణ**

**సంపాదక వర్గం**

కార్యనిర్వాహక సంపాదకులు : **కె.యస్.కామేశ్వరరావు**

సమన్వయ కార్యనిర్వాహక సంపాదకులు : **ఎ.సత్యనారాయణ**

అకడమిక్ కోఆర్డినేటర్ : **జి.వెంకటరామయ్య**

**అనువాదం**

కాకాని చక్రపాణి

దుర్గెంపూడి చంద్రశేఖర రెడ్డి



ఎమెస్కో

# విషయసూచిక

1. సం(క్రమణం
ఎ. సత్యనారాయణ 1

**రాజకీయాలు, పాలనాంగం, ఆర్థిక వ్యవస్థ**

2. హైదరాబాదు రాజ్యస్థాపన
హెచ్. రాజేం(ద(ప్రసాద్ 11

3. హైదరాబాదు రాజ్య రాజకీయ, పాలనావ్యవస్థ, 1748–1803
ఎ.ఆర్. రామచం(ద్రారెడ్డి 22

4. హైదరాబాదు రాజ్య సంఘటన, పునర్వ్యవస్థీకరణ, 1764–1853
(సాలార్‌జంగ్ పూర్వ శకం)
తంగెళ్లపల్లి విజయకుమార్ 35

5. (బ్రిటీషు – (ఫెంచి వారి (ప్రతిస్పర్థలు – ఆం(ధ్రదేశంలో (బ్రిటీషు అధికార (ప్రాబల్యం
గుంటూరి నాగశ్రీధర్ 51

6. (బ్రిటీషు సార్వభౌమత్వం, హైదరాబాదు రాజ్యం
సైన్యసహకార పద్ధతి, బీరారును స్వాధీన పర్చుకోవటం, 1796–1853
గుంటూరి నాగశ్రీధర్ 62

7. భూ స్వామ్య పద్ధతులు, రాజస్వ నిర్వహణ, వ్యవసాయం
వి. రామకృష్ణారెడ్డి 70

8. ఆర్థిక విధానాలు, పన్నులు, పన్నుల విధానం, సుంకాలు
వి. రామకృష్ణారెడ్డి 83

9. ఆం(ధలో నీటిపారుదల విధానాలు, ఆనకట్టలు
తంగెళ్లపల్లి విజయకుమార్ 90

10. ఆం(ధలో హస్తకళలు, కుటీర పరి(శమలు
తంగెళ్లపల్లి విజయకుమార్ 101

11. 18వ శతాబ్దం తొలికాలంలో వర్తక వాణిజ్యాలు
వి. రామకృష్ణారెడ్డి 114

12. 19వ శతాబ్దంలో వర్తక వాణిజ్యాలు
వి. రామకృష్ణారెడ్డి 126

**ప్రతిఘటనలు - తిరుగుబాట్లు**

13. ఉత్తర సర్కారుల్లో సంస్థాన తిరుగుబాట్లు, 1773–1857
బి. కేశవ నారాయణ 137

14. రాయలసీమలో పాలెగాళ్లు, కర్షకుల తిరుగుబాట్లు, 1800–1850
వై.ఏ. సుధాకర రెడ్డి 152

15. హైదరాబాద్ రాజ్యంలో 1857 తిరుగుబాటు
వి. రామకృష్ణ 167

16. ఆంధ్రలో 1857 తిరుగుబాటు
వి. రాజగోపాల్ 176

**విద్య-సమాజం**

17. క్రైస్తవ మిషనరీలు, 1724–1857
చంద్ర మల్లంపల్లి 185

18. ఈస్టిండియా కంపెనీ పాలనకాలంలో ఆంధ్రదేశంలో విద్య
అరవింద కుమార్ 196

19. తెలుగు భాషా సాహిత్యాలకు యూరోపియన్ పండితుల సేవ
పీటర్ ఎల్. ష్మిదెనర్ 206

20. ఆంధ్రదేశపు సంచార జాతులు
వి. లలిత 215

21(i) ఆసఫ్ జాహీల పాలనలో సామాజిక వ్యవస్థ
సల్మా అహ్మద్ ఫారూకీ 221

21(ii) ఆసఫ్ జాహీల పాలనలో సామాజిక వ్యవస్థ
ఎ. సత్యనారాయణ 232

22 ఆసఫ్ జాహీల పాలనలో మతశాఖలు, ఉమ్మడి సంస్కృతి
సల్మా అహ్మద్ ఫారూకీ 240

23. మధ్య, తొలి ఆధునిక యుగ ఆంధ్రదేశంలో సంస్కరణధోరణులు
వి. రామకృష్ణ 253

**కళలు, వాస్తు శిల్పం, సంస్కృతి**

24. ఆసఫ్ జాహీల కట్టడాలు
బి. సుధారెడ్డి 259

25. తెలంగాణా పట చిత్రాలు
బి.ఎస్. రోహిణీ అయ్యంగార్ 265

# పట్టికలు, పటాలు, చిత్రాలు

## పట్టిక


1. నిజాం, ఫ్రెంచివారి ఏలుబడిలో తులనాత్మక పన్ను వసూళ్లు 27
2. ఉత్తర సర్కారులను పొందటం కోసం దౌత్యవర్గాలు 30
3. 1849లో హైదరాబాదు రాజ్య ఆదాయ, వ్యయాలు 48
4. 1849లో హైదరాబాదు రాజ్యపు అప్పులు 49
5. రంగువేసే పనిని చేపట్టిన ముఖ్యగ్రామాలు (ఆంధ్రప్రాంతం) 108
6. ఇనుము, ఉక్కు దిగుమతుల పెంపు (ప్రయివేటు) 109
7. ఇంగ్లాండు నుండి ఇండియాకు వస్త్ర దిగుమతులు 123
8. వివిధ వంశాల కాలంలో పాలెగార్ల మూలాలు 153
9. దత్తమండలాలలో పాలెగార్ల కులవర్గీకరణ 155
10. పాలెగార్లకు వ్యతిరేకంగా బ్రిటిష్ చర్య 159


## పటాలు


1. మొదటి ఆసఫ్ జా క్రింద ఉన్న భూభాగం విస్తీర్ణం 17
2. పోయిన భూభాగాలు (స్కేలు ప్రమాణం లేనిది) 31


## చిత్రాలు


1. మీర్ కమరుద్దీన్ ఖాన్, మొదటి ఆసఫ్ జా 13
2. మీర్ నిజామ్ అలీ ఖాన్, రెండవ ఆసఫ్ జా 1762–1803 29
3. హైదరాబాదులోని బ్రిటీషు రెసిడెన్సీ 32
4. స్మారక స్తూపం రేమండ్ సమాధి. 33
5. తామస్ మన్రో 153
6. తుర్రెబాజ్ ఖాన్ 170
7. సెయింట్ జాన్ ది బాప్టిస్ట్, 1813, లాన్సర్స్ లైన్, సికిందరాబాదు 187
8. కాలిన్ మెకంజీ 208
9. సి.పి.బ్రౌన్ 209

అధ్యాయం-1

# సంక్రమణం

- ఎ. సత్యనారాయణ

భారతీయసమాజం మధ్యయుగం నుండి ఆధునికకాలానికి సంక్రమించటాన్ని ఎంతోమంది చారిత్రకులు అధ్యయనం చేశారు. భారతీయ ఉపఖండచరిత్రలో 18వ శతాబ్దాన్ని చాలా ముఖ్యమైన మైలురాయిగా పరిగణిస్తారు. ఈ సమయంలోనే మొగలు సామ్రాజ్యం పతనాన్ని చవి చూసింది. మలి మొగలులని పిలువబడే 18వ శతాబ్దంలోని ఔరంగజేబు వారసులు మొగలుల ఆధిక్యాన్ని నిలబెట్ట గలిగిన బలవంతులు కాదు; వారు ప్రాంతీయశక్తులు తలెత్తటాన్ని ఆపలేక పోయారు; అలాంటి ప్రాంతీయశక్తే ఆసఫ్ జాహీల అధీనంలోని హైదరాబాదు రాజ్యం; మరొకటి ఇంగ్లీషు ఈస్టిండియా కంపెనీ. మొగలు సామ్రాజ్యం బలహీనపడటంతో బెంగాలు, అవధ్, హైదరాబాదులాంటి ప్రాంతీయ రాజప్రతినిధి/సూబేదారి రాష్ట్రాలు స్వతంత్రరాజ్యాలను ఏర్పాటు చేసుకున్నాయి. సాంప్రదాయికంగా చారిత్రకులు 18వ శతాబ్దాన్ని యుద్ధాలు, రాజకీయ అయోమయం, ఆర్థికపతనాల చీకటి యుగంగా భావించటం జరిగేది; ఇది స్థిర, సౌభాగ్యవంతమైన మొగలు, బ్రిటీషు ప్రాబల్యాల మధ్యకాలం. పద్దెనిమిదవ శతాబ్దపు భారతదేశం రెండురకాల సంక్రమణాలను చవిచూసింది; అవి అధికార సంబంధాల నిర్మాణాన్ని నిర్ణయించాయి, ముఖ్యమైన సామాజిక ఆర్థిక మార్పులకు నాంది పలికాయి. శతాబ్దపు ప్రథమార్ధంలో అధికారం మొగలు సామ్రాజ్యం నుండి ప్రాంతీయ రాజకీయశక్తులకు సంక్రమించటం మొదటి సంక్రమణ మయితే, రెండవది రాజ్యతంత్రంలో, సామాజికంగానూ, ఆర్థికవ్యవస్థలోనూ సాగిన సంక్రమణం. బ్రిటీషు ఈస్టిండియా కంపెనీవారి దురాక్రమణ విధానాలు రాజకీయ, ఆర్థిక మార్పులకు అంకురార్పణ చేశాయి.

సాంప్రదాయిక చరిత్రరచనలో 18వ శతాబ్దాన్ని అరాచక, ఆర్థికపతనాల కాలంగా వ్యాఖ్యానించటం జరిగింది. మొగలు సామ్రాజ్యపతనంతో పాటు అన్నీ, అంతా పతనమయినట్లు భావించారు. కేంద్రీకృత మొగలు సామ్రాజ్యపతనంతో భారతదేశ ఆర్థికపరిస్థితి పతనమయినదని కొంతమంది అలీఘర్ సంప్రదాయపండితులు భావిస్తారు; మొగలు పతనం, బలమైన అధికారకేంద్రాల నుండి రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక జీవతత్త్వం విఘటితమవటానికి దారితీసింది. అది సామ్రాజ్య రాజధాని ఢిల్లీ వినాశన మవడంలో ప్రతిబింబితమైంది. అయితే, 18వ శతాబ్దం రాజకీయపతనాన్ని మాత్రమే కాక క్రిందిస్థాయి ప్రాంతీయపాలకులు, చిన్నరాజులు, మరీ చిన్న జమీందారుల ఆర్థికపతనాన్ని కూడ చవిచూసింది అని సి.ఏ. బెయ్‌లీ (C.A. Bayly) భావించారు. సీమా అలావీ 18వ శతాబ్దాన్ని రెండు సంక్రమణకాలాలుగా విభజిస్తుంది. అ) మొగలు సామ్రాజ్యం క్రమక్రమంగా పతనమవటం - ముఖ్యంగా 1707లో ఔరంగజేబు మరణం తర్వాత; ఆ తర్వాత ప్రాంతీయ రాజకీయశక్తుల ప్రాదుర్భావం. ఆ) 18వ శతాబ్దం ఉత్తరార్ధానికల్లా డచ్, ఫ్రెంచ్, పోర్చుగీసు, తదితర ప్రాంతీయశక్తులను ఓడించి, ఇంగ్లీషు ఈస్టిండియా కంపెనీ బ్రిటీషు వలసరాజ్యాధికారాన్ని సుసంఘటితం చేసుకోవటం.

18వ శతాబ్దాన్ని గురించి రాసిన రచయితలు ప్రాంతీయరాజ్యాల ఏర్పాటుపై తమ దృష్టిని కేంద్రీకరించారు. ముఖ్యంగా భారతీయవ్యాపారులు, షరాబులు, భూస్వామ్యశ్రేష్ఠులు వలసవాదపూర్వ, వలసవాద రాజ్యాల రెండింటి ఏర్పాటులో వహించిన పాత్ర గురించి దృష్టి నిల్పారు. ఏమయినా ఇటీవల 18వ శతాబ్దపు పాండిత్యలోకం ఆసియా చరిత్రకు చెందిన స్వయంప్రేరకగమనం గురించిన వాన్ లూవర్ (Van Leur) అభిప్రాయాన్ని సమర్థిస్తుంది, చారిత్రికపరమైన మార్పునకు నిర్ణయాత్మక కారణం తప్పనిసరిగా ఐరోపా విస్తరణ అన్న అభిప్రాయాన్ని ప్రశ్నిస్తుంది. మొగలు అధికారం పతనమయినప్పటికీ, కొత్త ప్రాంతీయశక్తులు తలెత్తాయి; ఇవి వాన్ లూవర్ ఆసియా చరిత్రలో "సంపద్వంత కల్పన" (rich fabric) అన్న భావనకు